# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రసారార్థం/ ప్రచురణార్థం :

విజయవాడ,
తేదీ : జూలై 16, 2016.

## చిత్తూరు జిల్లా రేణిగుంటలో పేదలపై పోలీసు జులుంకు సిపియం ఖండన

గత 13 రోజులుగా శాంతియుతంగా రేణిగుంట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఇళ్ళ స్థలాలకై రిలే నిరాహార దీక్షలు జరుపుతున్న పేదలపై పోలీసు దౌర్జన్యాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

1600 మంది అర్హులైన పేదలను గుర్తించిన ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇచ్చే విషయంలో రోజుకొకమాట మాట్లాడుతూ మోసపూరితంగా ప్రవర్తిస్తున్నది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పేదలు అఖిలపక్ష పార్టీల మద్ధతుతో గత 13రోజులుగా రేణిగుంట మండల కేంద్రంలో రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. మహిళలు పెద్దఎత్తున ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని పేదలు శాంతియుతంగా చేస్తున్న ఈ పోరాటంపై ప్రభుత్వం కళ్లెర్ర చేసి పోలీసులను ఉసిగొల్పి పేదలపైకి పంపింది. శనివారం నాటి మధ్యాహ్నం డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐలు పలువురు పోలీసు సిబ్బంది దీక్షా శిబిరాన్ని కూల్చివేశారు. అడ్డుకున్న మహిళలను, వారికి అండగా ఉన్న పార్టీ నాయకులను ఈడ్చివేశారు.

అత్యంత అమానుషంగా పోలీసులు మహిళలన్న విచక్షణ కూడా మరిచిపోయి అరెస్టులకు పాల్పడ్డారు. అరెస్టయిన వారిలో సిపియం నేతలు ఓ.వెంకటరమణ, నర్శింహారెడ్డి, సిపిఐ నేత తులసిరాజన్, పలువురు మహిళా నేతలు రాజేశ్వరి, గురవమ్మలు వున్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న పోరాటంపట్ల ప్రభుత్వ వైఖరిని, పోలీసు జులుంను సిపియం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికే ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూమిపై కోర్టులో ఉన్న స్టే వెకేట్ చేయించి వెంటనే పేదలకు ఇవ్వాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి